
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
01 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :



# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పాలన

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, జులై 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల అమలు తోపాటు గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలో గల కొలుముంతల పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బాపూజీ నగర్ లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు ఆతర్వాత మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, జెబి కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సాయి కృపా ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించే కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని, కానీ గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని, ప్రజాప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులు దులుపుకున్నారని కానీ ఇచ్చిన మాట మేరకు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం **మిగతా 2లో**

# ప్రకృతి అందాలు.. చూద్దాం రండి..



**చందంపేట జులై 31(జనం సాక్షి)** మేఘాల్ని తాకేలా ఎత్తైన కొండలు మనసు పులకరించే పచ్చని వనాలు . జారువారే జలపాతాల హొయలు మదిని ఉప్పొగించే మరపురాని జ్ఞాపకాలు ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి అందాలు. ప్రకృతి ఆలింగనంలో దాగి ఉన్న ఓ అద్భుత ప్రదేశం పొగిళ్ల జలపాతం పచ్చని కొండలు నడుమ పాలధారుల పరవళ్ళు తొక్కుతూ పక్షుల కిలకిల రావాలతో నిండిన ఈ వాతావరణం మనసుకు ప్రశాంతతను అందిస్తుంది . నల్గొండ జిల్లా చందంపేట మండలం పొగిళ్ల జలపాతం పర్యాటకులకు రమ్మని పిలుస్తున్నాయి.

## ఉషశ్రీకి నగదు బహుమతిని అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ



3

## జనంసాక్షి కథనానికి స్పందన

### ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ని తొలగించిన విద్యుత్ శాఖ అధికారులు

**జనంసాక్షికి కృతజ్ఞతలు తెలుపుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**పి.ఏ.పల్లి,జూలై 31 (జనంసాక్షి)** ఈనెల 23న జనంసాక్షి దినపత్రికలో ప్రచురించిన "ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ "అనే శీర్షిక కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. దుగ్యాల మోడల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి వేరే చోటుకు తరలించారు. దీంతో క్రీడా ప్రాంగణంలో విద్యార్థులు క్రీడలు ఆడుకోవడానికి ఇబ్బంది లేకుండా ఉంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు జనంసాక్షి దినపత్రికకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.




## రక్త పరీక్ష కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట జులై 31 (జనంసాక్షి):** దమ్మపేట మండలం మల్కారం పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య పరీక్షల నిమిత్తం అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన శ్రీ హను కంప్యూటరైజ్డ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించి,ప్రొప్రైటర్ రావూరి వంశీ కృష్ణ, నల్లాంటి సాయికుమార్ కు,యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జారే ఆదినారాయణ మాట్లాడుతూ మల్కారం, లచ్చాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.శ్రీ హను కంప్యూటరైజ్డ్ డయాగ్నోస్టిక్స్ ప్రజలకు అందుబాటులో ఉంటూ,అన్ని రకాల రక్త పరీక్షలు,మూత్ర,కళ్ళె పరీక్షలతో పాటు T3, T4, TSH,HIV, HBsAg వంటి కీలకమైన పరీక్షలను కూడా అత్యంత కచ్చితత్వంతో అందిస్తుందని అన్నారు. ఈ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ఈరోజు నుండి ప్రజలకు సేవలను అందించడం ప్రారంభించిందనీ అత్యంత అనుభవజ్ఞులైన టెక్నీషియన్ సాయికుమార్ (D.M.L.T) పర్యవేక్షణలో ఇక్కడ పరీక్షలు జరుగుతాయనీ ప్రజల సౌకర్యార్థం షుగర్ శాంపిల్స్ సేకరించడానికి ఇంటి వద్దకే వచ్చి రక్త నమూనాలను సేకరించే సేవను కూడా శ్రీ హను కంప్యూటరైజ్డ్ డయాగ్నోస్టిక్స్ అందిస్తోందనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం

## సర్వే నెంబర్ 700 లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి స్థలం చూపించాలి

**భువనగిరి, జూలై 31(జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలో ముగ్ధంపెల్లి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 700 లో 107 మందికి పేదలకు 2005లో ఇంటి స్థలం పట్టాలు ఇవ్వడం జరిగింది.ప్రతి ఒక్కరికి 75 గజాల చొప్పున ప్లాట్లు చేసి ఇచ్చినారు.ప్లాటు కేటాయించి నెంబర్ వేసినారు. అప్పుడు స్థలమంతా పెద్ద ఏ న రాళ్ల తో కూడి ఉన్నదని అధికారులు స్థలాన్ని మొత్తం చదును చేసి లబ్దిదాలకు ఇస్తామని హామీ ఇచ్చినారు. అప్పటినుండి ఇప్పటివరకు అది అమలు కాలేదు వారికి భూమిని సదును చేసి ఇవ్వాలని అలాగే 2008లో 107 సర్వే నంబర్లు హుస్నాబాద్ దగ్గరలో బస్వాపురం వెళ్లే దారిలో కొంతమందికి ఇంటి స్థలం చూపించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వారికి సిమెంటు లోన్ రూపంగా ఇచ్చినారు. ఆ స్థలాన్ని వారి నిర్మించుకున్న సందర్భంలో అక్కడి రైతులు వారిని అడ్డుకొని ప్రభుత్వము రైతులకు ఇచ్చిన భూమిని వారిని అక్కడ నిర్మాణం చేపట్టకుండా అడ్డు కున్నారు. అది కూడా పెండింగ్లో ఉన్నది. పట్టణం లో ఎంతోమంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారు వారికి కూడా ఇంటి స్థలం చూపించి అందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేయించి ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కి కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అక్కడ ఉన్నటు వంటి ప్రభుత్వ భూమిని కూడా సర్వే చేయించి కబ్జాకు గురి కాకుండా పెన్షన్ చుట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పట్టా సర్టిఫికెట్ ఉన్నవారికి పేదవారికి కూడా భూమి ని ఇంటి స్థలం కూడా ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ



సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధముల మాతయ్య, కల్లూరు నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, అంజయ్య, భూ పోరాట కమిటీ సభ్యులు ఎన బోయిన అరుణ,సుజాత,రేష్మ పద్మ, లక్ష్మి, సత్య మ్మ, నరసమ్మ, ఇందిర, కళ్యాణి, రేఖ, మంగమ్మ, స్రవంతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పాలన

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. త్వరలో పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగు, త్రాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ దాకు నాయక్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, లాలు నాయక్, గంధం సురేష్, నీలం శ్రీనివాస్ యాదవ్, కోట్ల జగదీష్ పటేల్, నజీర్ మౌలానా, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికులకు నెల జీతం 26 వేలు ఇవ్వాలని

### స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం

**భువనగిరి, జూలై 31(జనంసాక్షి)**



భువనగిరి పట్టణం లో ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో మున్సిపల్ కార్మికుల సమస్య లను పరిష్కరించి, జీతభత్యములు పెంచుట గురించి మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అంద జేయడం జరిగింది. మున్సిపల్ పరిధిలో గత 40 సంవత్సరాల నుండి 35 వార్డులలో మురికిని శుభ్రం చేస్తూ మా ప్రాణాలను ఫణంగా పెడ్తూ, ఆరోగ్యం కోసం పట్టణాన్ని శుభ్రం చేస్తూ, ఎలాం టి దుర్వాసనలైనా భరిస్తూ ఎన్నో ఇ బ్బందులను ఎదుర్కొంటూ, చాలీ చాలని జీత భత్యాలతో జీవనాన్ని బలవంతంగా గడుపుతూ మేము దుర్భర జీవితాన్ని కొనసాగిస్తు న్నాము. మా కార్మికులలో బి.సి., ఎస్సీ, ఎస్.టి., మైనార్టీలకు సంబంధించిన పేదవాళ్ళఉన్నారు. మున్సిపల్ కార్మికులకు నెల వేతము 26వేలు ఇప్పించగలరని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లొ వెంకటేశం, రాంచందర్, రవి,బిక్షపతి,క్రాంతి కుమార్, రాణి, యాదగిరి,సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన తుంగతుర్తి ఎమ్మెల్యే

### చింతకుంట్ల వెంకన్న.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**తుంగతుర్తి, జులై 31, (జనంసాక్షి):**



పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన గాధంగి రేణుక అనూష, ఉమా, మామిడి శీను కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కావాలని వేడుకుంటున్న సామాజిక సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వారికి ఇందిర ఇండ్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారని గురువారం ఎమ్మెల్యే ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబాలకు భరోసా తెలియజేశారు. ప్రజా పాలన భాగంగా నిరుపేదలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ఆదుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదలకు మేలు చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామెల్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండ రాజు, వీరబోయిన గంగరాజు, వీరబోయిన రాములు, మంగళపల్లి నాగరాజు, అక్కినపల్లి రాములు, ఉప్పుల శ్రీను, బత్తుల జలంధర్, కొండా పరశురాం, చంటి తదితరులు పాల్గొని వారికి భరోసానిచ్చారు.

### దేవరకొండ నూతన సీఐ గా పోసిరెడ్డి వెంకట్ రెడ్డి

**దేవరకొండ (జనంసాక్షి):**



దేవరకొండ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ)గా పోసిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నల్గొండ డిసిఆర్ లో సిఐ పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా దేవరకొండ సిఐగా బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ నర్సింహులు ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ పోసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు నిఘా పెంచుతూ, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సిఐ తెలిపారు.

## వినియోగదారుడే వి.ఐ.పి

- పెట్రోల్ బంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
- పౌర సరఫరాల శాఖ ఇన్ఫోర్స్మెంట్ డి.టి మాచన రఘునందన్

**పి.ఏ.పల్లి,జూలై 31(జనంసాక్షి)**

పెట్రోల్ బంక్ నిర్వాహకులు వినియోగదారుల ఆదరణ పొందేలా నిర్వహించాలని వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారం నాడు ఆయన పి.ఏ.పల్లి మండలం లోని లో భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొన్ని పెట్రోల్ బంకు ల్లో మరుగు దొడ్ల నిర్వహణ అపరిశుభ్రంగా ఉంటుందని,తాళం వేసి ఉంటుందని,రిపేర్ లో ఉంది అని ఇలా ఏవో కారణాలు చెప్తూ టాయిలెట్స్ ను సరిగ్గా మెయింటైన్ చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.పెట్రోల్ బంక్ లో గనక మరుగు దొడ్ల నిర్వహణ సరిగా లేకపోతే చమురు సంస్థలు జరిమాన విధించే అవకాశం ఉందని రఘునందన్ తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నో స్టాక్ బోర్డు పెట్టవద్దని పెట్రోల్ బంకు యాజమాన్యాలకు రఘునందన్ సూచించారు.నిల్వలు అయిపోక ముందే స్టాక్ తెప్పించాలన్నారు.వాహనాల్లో గాలి నింపే యంత్రం పని తీరు సవ్యంగా ఉండేలా చూడాలని సూచించారు.మిషన్ రిపేర్ లో ఉందని సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం భావ్యం కాదని ఆయన పెట్రోల్ బంక్ నిర్వాహకులు




స్పష్టం చేశారు.పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఉపాధి అవకాశం గా భావించకుండా సేవా భావం తో నిర్వహించాలని సూచించారు.ప్రతి పెట్రోల్ బంక్ లో వినియోగదారుల హక్కులు సూచించే వివరాలు ప్రదర్శించాలని ఆయన సూచించారు.వర్షాకాలం లో అప్రమత్తంగా ఉండి పెట్రోల్ లో నీళ్లు కలిశాయి అనే ఫిర్యాదులు రాకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.ఏ వ్యాపారం అయిన వినియోగ దారుల ఆదరణ పైనే ఆధారపడి ఉంటుంది తప్ప.వినియోగదారుడు వ్యాపారం పై ఆధార పడి ఉండరు అని,ప్రతి వ్యాపార సంస్థ,ప్రతి పెట్రోల్ బంక్ వారు గ్రహించి కస్టమర్లకు సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.కొన్నిసార్లు చిన్న చిన్న విషయాలు కూడా పెద్ద సమస్యలుగా మారి కేసు నమోదు చేసే వరకు దారి తీసే అవకాశం ఉంటుందని,కావున పెట్రోల్ బంక్ యజమాన్యాలు ఆయా పెట్రోల్ బంక్ లను ఎంత జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉంటే అంతగా సమస్యలు,ఫిర్యాదులకు ఆస్కారం ఉండదు అని హితవు చెప్పారు.ప్రతి పెట్రోల్ బంక్ లో నాణ్యత ను పరీక్షించే ఫ్లాటింగ్ పేపర్ ను అందుబాటులో ఉంచాలని రఘునందన్ స్పష్టం చేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ కస్టమర్లపై అ మర్యాదగా.. అనుచితంగా కటువుగా, కర్కశంగా మాట్లాడటం చేయకూడదని మాచన రఘునందన్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న ఈ సమయం లో పెట్రోల్ బంక్ ల్లో ఎక్కడ కూడా నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి తలెత్తకుండా, నిల్వలు ఎప్పుడూ ఉండేలా జగత్త లు తీసుకోవాలని రఘునందన్ స్పష్టం చేశారు.ఆదరణ పొందేలా పెట్రోల్ బంకులను నిర్వహించాలని వినియోగదారుల వ్యవహారాలు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ రఘునందన్ స్పష్టం చేశారు.ఆయన వెంట భారత్ పెట్రోలియం బంక్ నిర్వాహకులు మద్దిమడుగు వినోద్ కుమార్ ఉన్నారు.



# కామ్రేడ్ పూనెం లింగన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు బలోపేతం చేద్దాం

**సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పగడాల శివ**

**భూదాన్ పోచంపల్లి, జూలై 31(జనంసాక్షి)**


సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా గురువారం పోచంపల్లి పట్టణంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పగడాల శివ మాట్లాడుతూ గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు. కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని, పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని, చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ అన్ని రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని తెలిపారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎండి ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కై పోరాడుదాం

**జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్**

**భువనగిరి, జులై 31(జనంసాక్షి)**

ప్రముఖ న్యాయవాది, ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఐక్యంగా పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ 2వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎండి ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, పేదలకు, ప్రజలకు చట్టపరంగా వస్తున్న సమస్యల విషయంలో వృత్తిపరంగా వారికి అండగా ఉంటూ పరిష్కారంలో ముందు బాగాన ఉన్నారని తెలిపారు. నేటికీ న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా 2019 ఎన్రోల్మెంట్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి గౌడ్, సీనియర్ న్యాయవాదులు వి. దామోదర్ రెడ్డి, నాగారం అంజయ్య, ఎం.ఏ రహీం, జి. బాబురావు పాల్గొని మాట్లాడగా పి. లింగారెడ్డి, కేశవరెడ్డి, నరసింహ యాదవ్, విద్యాసాగర్, గోద వెంకటేశ్వర్లు, ఎండి. నేహాల్, రేణుక, యం. చంద్రశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**ఆగస్టు 4,5, 6 న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిరసన : జిల్లా ఇన్చార్జ్ ఎలక్కుండా రామకోటి ప్రజాపతి**

**భువనగిరి, జులై 31(జనంసాక్షి)**

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 వ తేదీ నా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిరసన దీక్షకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్బండా వర్గాల కు సంబంధించిన అన్ని కులాల కు చెందిన వ్యక్తులు హాజరై నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని కోరడం జరిగింది. ఈ నిరాహార దీక్షకు యాదాద్రి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా ఇన్చార్జ్ జాగృతి యూపీఎఫ్ నాయకులు ఎలక్కుండా రామకోటి ప్రజాపతి, రాచమల్ల బాలకృష్ణ నాయి బ్రాహ్మణ, మరియు జాగృతి నాయకులు తంగళ్ళపల్లి శ్రీకాంత్, మంచాల సంతోష్, మచ్చ చక్రవర్తి, చిన్నం ప్రభాకర్, వెల్దుర్తి సాయినాథ్, మందువా మహేష్, భానుచందర్, మహావీర్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సును అందజేసిన పూర్వ విద్యార్థి పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి





భువనగిరి టౌన్ ,జూలై 31( జనం సాక్షి)

భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యానగర్ పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో శ్రీ పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ – మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ గారైన వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంనందు విద్యభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని మరియు తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య అని భావించి , ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి గారైన పిన్నపురెడ్డి మోహన్ రెడ్డిచేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు.అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకై వివేరా హెూటల్స్ మరియు రిసార్ట్స్ అధినేత మరియు రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ సద్ది వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయలు అందజేశారు. డైరెక్టర్ ప్రసాద్ పరిసరాల పరిశుభ్రత – పరిరక్షణ గురించి మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది, భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం తప్పకుండా అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యని అందిస్తూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదే విధంగా తమ సహకారం పాఠశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మా పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సుని అందజేసిన పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డికి, మరియు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన సద్ది వెంకటరెడ్డి కి శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపాల్ పులుగం. నరసింహారెడ్డి , R.S. ప్రసాదరావు డైరెక్టర్ – కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ , పాఠశాల కన్వీనర్ మరియు కోశాధికారి శ్రీ బొక్క మాధవ రెడ్డి , మరియు పాఠశాల కరస్పాండెంట్ మంచికంటి వెంకటేశం , శ్రీవాణి విద్యా సమితి డైరెక్టర్లు కన్నయ్య , సోమిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

**- పలు ప్రారంభోత్సవాలు, పరామర్శలు**

మునగాల, జూలై 31 (జనంసాక్షి):



కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు ఎన్. పద్మావతిరెడ్డి నేడు మండలంలోని ఆయా ప్రారంభోత్సవాలు, పరామర్శలలో పాల్గొంటారని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, ముకుందాపురం గ్రామంలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక కార్యకర్త గంధం సైదులు ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

### ఉషశ్రీకి నగదు బహుమతిని అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా నిధులు నిర్వహిస్తున్న నాగయ్య కూతురు ఉషశ్రీ ఇంటర్మీడియట్ నందు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఉషశ్రీని అభినందించి సిబ్బంది సంక్షేమంలో భాగంగా నగదు బహుమతి అందించారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కష్టపడి చదువుకోవాలని, క్రమశిక్షణగా ఉండాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆర్ఎస్ఐలు ఎం.అశోక్, కె.అశోక్, సాయిరాం, పోలీస్ సంఘ అధ్యక్షులు రాంచందర్, పోలీస్ సంఘం సభ్యులు వెంకన్న పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య





**మాడ్గులపల్లి జూలై 31 (జనంసాక్షి)**
సమాజాన్ని పట్టిపిడిస్తున్న గంజాయి మాదక ద్రవ్యాలు మద్యపానం తో యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. డ్రగ్స్ గంజాయి బాధకద్రవ్యాల నిర్మూలన ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్రయువజన సమాఖ్య- డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర 8వ రోజు గురువారంమాడ్గుల పల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిల్ యాత్ర బృందం మేనేజర్ పుల్లెంల శ్రీకర్ అధ్యక్షతన నిర్వహించిన స్వాగత సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలు మారుమూల పల్లె లలో మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గం పట్టిస్తుందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలను మరిచిపోయి అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని అయన విమర్శించారు.
డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తోపాటు ప్రజలందరిపై ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు ఉద్యోగాలు కల్పించడం లేదని, మొక్కుబడిగా కేవలం కొన్ని ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకుంద న్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం తో నిరుద్యోగ యువత మతం, కులం, డ్రగ్స్ గంజాయి,మత్తులో ఉండి నాశనంచేసుకుంటు న్నారన్నారు. యువతను బిజెపి సర్కారు తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడు కుంటుండటంతో యువత చెడు వ్యస నాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోకుండామత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలని అయన కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా పెరిగిపోయిందని,లక్షలాది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనంతో పాటు నిండు జీవితాలను కోల్పోయి చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మూలంగా లక్షల రూపాయలుకోల్పోయి అప్పులపాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి నేడు దేశంలో నెలకొందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లపై రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ పెట్టి నిర్మూలించాలని, నిర్వాహకులపై ఉక్కు పాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర అన్ని నియోజకవర్గాలలో తిరుగుతూ ఆగస్టు 2న మిర్యాలగూడ లోముగుస్తుంది అని అయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఊర ఎల్లయ్య, మల్లారెడ్డి, రవి, వెంకన్న, గురు స్వామి, అనిల్, మాధవ్, రాజు, సలేంద్ర, యాత్ర బృందం సభ్యులు గుండాల నరేష్, కట్ట లింగస్వామి,వడ్డగాని మహేష్, పగిళ్ల సాయి తేజ, రాజేష్, కిరణ్ ,వేణు, జాలఆంజనేయులు, బొడ్డుపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## ఆర్డీఓ రమణారెడ్డి



కొండమల్లేపల్లి, జులై 31 (జనంసాక్షి):
రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తామని రేషన్ కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి కృపా ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునేందుకు రేషన్ కార్డులు కీలకమని దేవరకొండ నియోజకవర్గంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తామన్నారు. పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అర్హులైన వారికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని అర్హత కలిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎం ఏ సిరాజ్ ఖాన్, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, నీలం శ్రీనివాస్, కోట్ల జగదీష్ పటేల్, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో గురువారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు. అనంతరంస్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పేర్ల రమేష్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలినా ఇంటి పైకప్పు..



**కోదాడ, జూలై31 (జనం సాక్షి):**
కోదాడ పట్టణంలోని 26 వార్డు బస్టాండ్ పక్కన వీధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాగ్దాద్ నివాసం ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి పైకప్పు పాక్షికంగా దెబ్బతిని ఉన్నది. గురువారం ఉదయం ఒక్కసారిగా కుప్ప కూలింది. సమయానికి ఇంటి ఆవరణలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉపయోగించుకునే సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది. ప్రభుత్వం సహకారం అందించి ఆదుకోవాలని కోరారు.

# బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి కుట్ర చేస్తోంది

## బిజెపికి తోకపాటిల వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జులై 31 (జనంసాక్షి):**
ముస్లింలను సాకుగా చూపి బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి మొదటి నుండి బీసీ వ్యతిరేక పార్టీగా ఉందని బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ సమాజం క్షమించదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులకు బీజేపీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని, ఇప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించడం వెనుక ఉన్న ఉద్దేశ్యమేమిటని అయన ప్రశ్నించారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీల్లోని బీసీ నేతలు ఆ పార్టీల తీరుపై ఆలోచించాలని, వారి అధిష్ఠానాలను ప్రశ్నించాలని సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిది ద్వంద వైఖరి అని ఆయన బీసీ వ్యతిరేకి అని మండిపడ్డారు. బిల్లులపై స్పష్టత ఇవ్వకుండా మతం పేరుతో తాత్సారం చేయాలనుకుంటే బీజేపీ నేతలను బీసీలు బయట తిరగనివ్వబోరని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే సకల జనుల సమ్మెను మించిన ఉద్యమాన్ని చూస్తారన్నారు. మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించామని తీర్మానాన్ని గవర్నర్, రాష్ట్రపతిలకు పంపామన్నారు. ఇప్పుడు కేంద్రం బాధ్యతగా వ్యవహరించి వెంటనే బిల్లును ఆమోదించాలన్నారు. బలహీన వర్గాలపై నిజంగా ప్రేమ ఉంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లును తక్షణమే ఆమోదించాలని ఈ బిల్లును ఆమోదించాలన్న డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా మా యావత్ క్యాబినెట్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి ఢిల్లీకి వెళు _న్నామన్నారు. ఆగస్టు 5, 6,7 తేదీల్లో ఢిల్లీ కేంద్రంగా అన్నిరకాలుగా పోరాడాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 42 శాత బీసీ కోటా బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై నిరసన తెలిపేందుకు తొలుత 5న పార్లమెంట్ లో పార్టీ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానం ఇవ్వబోతున్నామని, 6న రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులందరితో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా ఉంటుందని, 7న సీఎంతో పాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నేతలు దాదాపు 200మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో బిజెపి తుడుచుకుపోతుందని హెచ్చరించారు. వారివెంట దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, లాలు నాయక్, గంధం సురేష్, నీలం శ్రీనివాస్, కోట్ల జగదీష్ పటేల్, వస్కుల బక్కులు, మంగ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన హక్కులను విస్మరిస్తున్న

# కేంద్ర ప్రభుత్వం

## గుగులోతు రాజారాం గిరిజన సమాఖ్య

## జిల్లా ప్రధాన కార్యదర్శి

తుంగతుర్తి జులై 31 (జనం సాక్షి)
గిరిజన హక్కులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజా రామ్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో తెలంగాణ గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి గిరిజనులకు రావాల్సిన వాటాను కొల్లగొడుతున్నారని అన్నారు .అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం వివక్ష చూపిస్తున్నారు దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనిమరియు గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలలో ఉధృతం చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు బి ప్రతాప్ నాయకులు నరేష్ గూగులోత్ నరేష్ ఇస్లావత్ భాస్కర్ జాటోత్ పవన్ సురేందర్ శీను తదితరులు పాల్గొన్నారు
నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా గుగులోత్ నరేష్ ఉపాధ్యక్షులుగా బి సతీష్ భానోత్ ప్రతాప్ ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ మనోజ్ సహాయ కార్యదర్శులుగా గుగులోతు నరేష్ భాస్కర్ కోశాధికారిగా జాటోత్ పవన్ కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ రాజు సురేందర్ వెంకన్న శంకర్ తదితరులను సమావేశం లో ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజా రామ్ తెలియజేశారు.

# చర్చకు సిద్ధమాని సవాలు విసిరిన ఆదివాసి జేఏసీ

○ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఖండన
○ వలస బంజారా, లంబాడీల ఎస్టీ హెూదా తక్షణం రద్దుచేయాలని డిమాండ్ : ఆదివాసీ జేఏసీ




**బూర్గంపహాడ్ జూలై 31 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గురువారం జరిగిన ప్రెస్ మీట్ లో ఆదివాసి జేఏసీ సేవాలాల్ సంఘంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై సేవాలాల్ సంఘం చేసిన వ్యాఖ్యలను ఆదివాసి జేఏసీ తీవ్రంగా ఖండించింది. తెలంగాణ రాష్ట్రంలో వలస బంజారాలు, లంబాడీల ఎస్టీ హెూదాను తక్షణమే రద్దు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో వలస బంజారా, లంబాడీల ఎస్టీ హెూదాను తక్షణం రద్దు చేయాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) మండల నాయకులు గనిబోయిన చింపిరయ్య (శ్రీను) డిమాండ్ చేశారు. ఆధార్ సొసైటీ జాతీయ అధ్యక్షులు జేజే రాంబాబు, మండల ఆదివాసీ పెద్ద భద్రయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లంబాడీ, సుగాలి, బంజారా వర్గాలకు ఇచ్చిన షెడ్యూల్ తెగ(ఎస్టీ) హెూదాపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించడంపై లంబాడీలు, సేవాలాల్ సేన చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ తెగలకు అన్యాయం జరుగుతుందని ఓ ఆదివాసీ బిడ్డగా, ప్రజాప్రతినిధిగా ఆదివాసీల పక్షాన సుప్రీం కోర్టును ఆశ్రయించారని దీనిని సేవాలాల్ సేన, లంబాడీలు తప్పుబట్టడం సరికాదన్నారు. 70శాతం వలస లంబాడీలు వలస వాదులకు మంత్రి పదవులు దక్కలేదనే అక్కసుతో ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉన్న సమయంలో 1976లో పార్లమెంట్లో కేవలం ఒక్క రోజులో దొడ్డిదారిన రాజ్యాంగంలో ఆర్టికల్ 342కు విరుద్ధంగా ఎస్టీ హెూదా పొందిన అసలైన ద్రోహులు మీరు కాదా అని ప్రశ్నించారు. లంబాడీలను 1976లో గిరిజనుల జాబితాలో చేర్చిన పద్ధతి, బంజారాలు తెలంగాణలో నివసిస్తున్నారనే జనాభా లెక్కల ఆధారాలు లేకపోయినా 2003 గిరిజనుల జాబితాలో చేర్చిన పద్ధతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వాస్తవాలు తెలపాలని ఆదివాసీలుగా కోరుతున్నామని, దీనిపై చర్చ జరగాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల జేఏసీ నాయకులు ధనసరి శ్రీను, నాయకపోడు నాయకులు శ్రీను, రాజినేని ప్రసాద్, ఆదివాసీ నాయకులు నాగేశ్వరరావు, కొర్సా వెంకటేశ్వర్లు, మెండి భాస్కరరావు, పొడియం సత్యంలు పాల్గొన్నారు.

## ముల్కలపల్లిలో ఘనంగా గర్భగుడి శిలాతోరణ మహెూత్సవ కార్యక్రమం



**గుర్రంపోడు జూలై 31 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో ముల్కలపల్లి గ్రామంలో గర్భగుడి శిలాతోరణ మహెూత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలందరూ శిలా తోరణాలను కుంకుమ పసుపుతో అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గర్భగుడి శిలాతోరణం (గడప ) ప్రతిష్టాపించారు. ఆలయానికి గుమ్మడికాయలతో దిష్టి తీసి, తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారిని,ఆలయ నిర్మిస్తున్న శిల్పులను, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.




# ప్రతిఘటన పోరు కెరటం కామ్రేడ్ లింగన్న!

కోదాడ, జులై 31( జనం సాక్షి):
ప్రతిఘటన పోరు కెరటం కామ్రేడ్ పూనం లింగన్న అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా అరుణోదయ అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. గురువారం కోదాడ లాల్ బంగ్లాలో లింగన్న ఆరో వర్ధంతి కార్యక్రమంలోపాల్గొని నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న ఆదివాసి గూడెంలలో ఉదయించిన అరుణ కిరణం అని అన్నారు. సమ సమాజ స్థాపనలో సాగే పోరాటాలలో నేను సైతం అంటూ ప్రతిఘటన పోరుబాటలో కదిలిన వ్యక్తి. ఆదివాసీల హక్కుల కోసం, పోడు భూముల పరిరక్షణ కోసం ఇల్లందు ప్రాంతంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన పోరాడిన విప్లవ రణ తరంగం లింగన్న అని అన్నారు. 2018 జులై 31న గుండాల ప్రాంతంలో రోళ్ల గడ్డ అడవిలో పోలీసుల బూటకపు ఎన్ కౌంటర్ లో అమరత్వం చెందాడని గుర్తు చేశారు. పీడిత, తాడిత వర్గాల కోసం, అటవీ హక్కుల సంరక్షణ కోసం ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో సమాజ విముక్తికై సాగిన బాటసారి అని కొనియాడారు. అతను అస్తమించినా అతని ఆశయ స్ఫూర్తి నిత్యం ప్రజలను చైతన్య పరుస్తుందని ,దోపిడీ పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించమని ముందుకు కదిలిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతులు నరసింహారావు, విజయ్, పోకలమైసయ్య, రవితేజ,నరసింహారావు, కొండలు,సలీం, ఖాసీం, చోటు,సాలమ్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

❑ సమన్వయంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి ❑ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు




కోదాడ టౌన్ జూలై 31(జనంసాక్షి)
ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్వపల్లి హనుమంతరావు,ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు,కోశాధికారిగా సముద్రాల బద్రిష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అభినందనలు తెలిపి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి,సభ్యులకు, గుమస్తాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి ఎన్నికలు లేకుండా ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గానికి కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు,ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల కోటేశ్వరరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి,ఓరుగంటి ప్రభాకర్,వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం,చల్ల ప్రకాష్, పర్వతాలు, అలీ భాయ్, రఘు,సాయి,వీరయ్య, గరినే శ్రీధర్,తూనం కృష్ణ,రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య,కనగాల నాగేశ్వర రావు, ఆవుల రామారావు,తోట శ్రీను,పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద నివారణపై ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం చే అవగాహన కార్యక్రమం

## విపత్కర పరిస్థితుల్లో ఎలా రక్షించాలో వివరిస్తున్న ఇన్స్పెక్టర్ రాజీవ్






**మణుగూరు, జూలై 31 (జనంసాక్షి):** అనుకోకుండా వచ్చే ఆపదలను ఎలా ఎదుర్కోవాలో ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాతీయ విపత్తు ప్రతి స్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) చే ప్రభుత్వ డిగ్రీ ,జూనియర్, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రాథమిక సహాయం సహాయక చర్యల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. వరదలు భూకంపాలు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై జాతీయ విపత్తు స్పందన దళం చే ప్రత్యక్షంగా చేసి చూపిస్తారు. అత్యవసర పరిస్థితులలో ఎదుటివారిని ఎలా రక్షించాలో ప్రతి ఒక్కరికి తెలిసుండాలి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రతి ఒక్కరికి ముందుగా భయం కలుగుతుంది తద్వారా మనం చేయాల్సిన సహాయం చేయలేక నిశ్చల స్థితిలో ఉంటాము. ఇదే సమయంలో జరగాల్సిన ప్రమాదం జరిగి పోతుంది. ఇలాంటి అవగాహన కార్యక్రమంలో నేర్చుకోవడం వల్ల అత్యవసర పరిస్థితులలో సహాయం చేసి అవకాశం ఉంటుంది. అంత ేకాకుండా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సీఐ నాగబాబు మాట్లాడుతూ... యుక్తవయసులో విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాలిక దృష్టిలో పెట్టుకొని చదువుకోవాలి. చెడు వ్యసనాలైనా మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని ఇటు తల్లిదండ్రులకు అటు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

అనంతరం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం చే రసాయన జీవ రేడియో ధార్మిక అణు సంబంధిత విపత్తులను, వరదల్లో చిక్కుకున్న వ్యక్తిని ఎలా రక్షించాలి గాయపడినప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలి ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి విపత్తులు సంభవించే ముందు సంభవించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, సీఐ నాగబాబు, ఎన్ డి ఆర్ ఫ్ ఇన్స్పెక్టర్ రాజీవ్ ధరిత, జగదీష్, ,ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ గోపి, డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్, శ్రీనివాస్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదు

## కల్లూరు సొసైటీలో ఎరువుల నిల్వలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**కల్లూరు జూలై 31(జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పంటలకు సంబంధించి సొసైటీల ఆధ్వర్యంలో యూరియా నిలువలు పుష్కలంగా ఉన్నాయని రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య స్పష్టం చేశారు. గురువారం కల్లూరు పట్టణంలో గల విశాల సహకార పరపతి సంఘం సొసైటీ కార్యాలయాన్ని స్థానిక మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, ఏఈఓ దీపిక లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా నిల్వలను, అదేవిధంగా నేమ్ బోర్డుపై స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. రైతుల వివరాలను నమోదు చేసుకుని సంతకాల సేకరిస్తూ కూపన్ల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన పంటలకు కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అదేవిధంగా పట్టణంలోని పలు ఫెర్టిలైజర్స్ షాపులను ఏవోఎం రూప తనిఖీ చేసి రికార్డులను, స్టాకు వివరాలను పరిశీలించారు.

# పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిషెట్టి బుచ్చిపాపయ్య

**మునగాల, జూలై 31(జనంసాక్షి):** పేదవారికి కడుపు నింపే ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల కార్యక్రమాన్ని మించిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిషెట్టి బుచ్చిపాపయ్య అన్నారు. మండలంలో తాడ్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గురువారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన దరఖాస్తులు మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి వాటి ఆధారంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి, యూత్ నాయకులు జిల్లేపల్లి వినయ్, రేషన్ డీలర్ కస్తాల లక్ష్మి, మాజీ వార్డు సభ్యురాలు మచ్చ మంగతాయారమ్మ, కె లింగయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు బాబురావు దంపతులకు సన్మానం



**టేకులపల్లి, జూలై 31 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి యందు ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్ రావు అధ్యక్షతన 32 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగించి ఉద్యోగ విరమణ పొందిన తెలుగు సీనియర్ ఉపాధ్యాయులు మందా బాబురావు దంపతులను ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థు లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసూద్అలీ, రంగారావు,సురేష్ ,చందర్ సింగ్, స్వరూప, రాణి, సీతమ్మ ,భారతి ,పద్మావతి ,పుష్పవతి ,రంజితాదేవి ,శేఖర్ ,శేషగిరి ,కోటేశ్వర్రావు ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులపై ఓపెన్ ఫోరం





**టేకులపల్లి, జులై 31(జనంసాక్షి):** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 36 గ్రామ పంచాయతీ లలో 2024- 25 ఆర్థిక సంవత్సరం లో చేపట్టిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ "ప్రజా వేదిక" (ఓపెన్ ఫోరం) గురువారం జరిగింది. ఈ ఓపెన్ ఫోరం జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో జరిగిన ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ చేసి ప్రజా వేదికలో నివేదికలను వివరించారు. ఈ ప్రజా వేదికలో రు. 1,23,000 రికవరీ కాగా, రు. 54,000 పెనాల్టీలు వేశారు. ఈ కార్యక్రమానికి స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల, ఎస్టియం వేణు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అనూష, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు రాజశేఖర్, సుశీల, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, అదనపు కార్యక్రమాధికారి కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఉపాధి వేతన దారులు, గ్రామస్తులు, మేటు లు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం




**ఖమ్మం, జూలై 31, (జనంసాక్షి):** స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం పాఠశాల చిన్నారులకు దంత వైద్య శిబిరం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి దంతాలను వైద్యులకు క్షుణ్ణంగా పరిశీలించి దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మమత దంత వైద్య కళాశాల వైద్యులు పాఠశాల చిన్నారుల పళ్ళు వరుసలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన వారికి వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు చిన్నారులకు పలు దంత సలహాలను తెలియజేశారు. చాక్లెట్లు, రంగురంగుల తినుబండారాలను తినడం వలన దంతాలకు హాని జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం దంతాలను పరిశుభ్రం చేసుకున్న తర్వాతనే ఏవైనా తినాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకమని తెలిపారు. అందుకే పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు దంతాలను సంరక్షించు కోవడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల దంత సంరక్షణ పట్ల జాగ్రత్తలు పాటించినప్పుడే పిల్లల ఆరోగ్యం ఉత్తమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతని సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లి లేని ఇద్దరు ఆడపిల్లలు ఏజేఆర్ఎస్ టీం ఆర్థిక సహాయం

**టేకులపల్లి, జులై 31(జనంసాక్షి):**
మండలంలోని మొక్కంపాడు తండా కు చెందిన బానోత్ నాన్కు అనే మహిళ ఇటీవల మృతి చెందడంతో ఆమెకు భర్త వెంకన్న, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆర్థికంగా సరైన సోమతి లేని విషయం ఏజేఆర్ఎస్ టీం సభ్యులు తెలుసుకొని స్పందించిన వారు వారి స్వగృహానికి చేరుకొని తల్లిని కోల్పోయిన ఆ చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందించిన టీం సభ్యులు అజయ్, జమాల్, రవి, సందీప్ లు ఉన్నారు.

## అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట జూలై 31,జనంసాక్షి**
అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసన సభ్యులు లిజారె ఆదినారాయణలి విద్యార్థులతో నేరుగా ముఖాముఖి అయి వారి విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు పలువురు విద్యార్థుల చేత పాఠశాల బోర్డుపై ఇంగ్లీష్ పదాలను రాయించి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి బాల బాలికలతో ముచ్చటించారు వారితో నేలపై కూర్చుని అక్షరాలు దిద్దించారు అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహారం వంటసరుకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ను అడ్డుకున్న గుడిపల్లి రైతులు

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,జూలై 31(జనంసాక్షి)**
గుడిపల్లి మండల కేంద్రంలో దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ నీ గుడిపల్లి గ్రామ రైతులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ 7బి కెనాల్ నందు పంట పొలాలకు నీళు విడుదల చేయాలని దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ను నిలదీశారు.ప్రాజెక్టుల యందు నీళ్లు వృధాగా పోతున్న మాకు నీరు ఇవ్వకపోవడం వల్ల మా పంట పొలాలు ఎండిపోతున్నాయని వాళు దేవరకొండ శాసనసభ్యులు దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్లు వదిలేదాకా ఎమ్మెల్యే నీ కదలనియమని రైతులు రోడ్డు మీద బిష్మించి కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

## వైభవంగా నూతన గృహప్రవేశం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు

### సాంప్రదాయ సన్నాయి వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో





**కల్లూరు జూలై 31(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐ అండ్ పి ఆర్ శాఖలమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సతీమణి మాధురి దంపతులు కల్లూరు మండల పరిధి నారాయణపురం స్వగ్రామంలో నూతనంగా నిర్మించిన భవనంలో గురువారం తెల్లవారుజామున శుభ ముహూర్తం లో సాంప్రదాయ సన్నాయి వాయిద్యాలు నడుమ వేదపండితుల మంత్రోచ్ఛనులతో వైభవంగా గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి వేదపండితుల ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా లక్ష్మీ గణపతి హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన గృహప్రవేశం మహెూత్సవం సందర్భంగా హాజరైన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, బంధుమిత్రులు, అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు కార్యకర్తలతో మాట్లాడుతూ యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు . పలువురు కార్యకర్తలు నాయకులు పొంగులేటి దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారుల ను మంత్రి పొంగులేటి ఆదేశించారు. గృహప్రవేశ మహెూత్సవానికి వచ్చిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులందరికీ ప్రసాదం, పంపిణీ చేసి అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, అధికారులు కల్లూరు ఏసీపిఅని శెట్టి రఘు, కల్లూరు పెనుబల్లి ఎస్ఐలు డి హరిత, ఎన్ వెంకటేష్, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు ఏఈ వెంకట్, బత్తుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, వై కంటి శ్రీనివాసరావు, బొల్లం రామారావు, మెట్రో అబ్దుల్ హబీబ్ ,మట్టా రామకృష్ణ, యాస శ్రీకాంత్, ఉబ్బన శ్రీను, పలు గ్రామాలకు చెందిన పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగన్న అమరత్వం స్ఫూర్తితో పోరాడుదాం

### సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ



**టేకులపల్లి, జులై 31(జనంసాక్షి):**
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా గురువారం టేకులపల్లిలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్యా హేర్జా,ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ లు మాట్లాడుతూ గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు.కామ్రేడ్ లింగన్న విప్లవో ద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి,భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని,పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించా డని అన్నారు. కామ్రేడ్ ఎల్లన్న, బాటన్న, దొరన్న, కాచినపల్లి అమరవీరుల పోరాట వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్న ను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారని అన్నారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను కామ్రేడ్ లింగన్న ప్రతిఘటించాడని, హరితహారం పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాడని అందుకే కామ్రేడ్ లింగన్న పై నాటి కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని పేర్కొన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని, 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను, నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ, పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని తెలిపారు. ఈ విధానాల పై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తోటకూరి సతీష్, గూగులోతు రామచంద్, నోముల నరేందర్,బిక్య బాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఫకీరు యాదిరెడ్డి

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జూలై 30(జనంసాక్షి):**
మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా జగత్ పల్లి గ్రామానికి చెందిన ఫకీరు యాదిరెడ్డి నియమితుల య్యారు. బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి చేతుల మీదుగా పోచంపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండల పరిధిలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల మారుతున్న కాలానికి అనుకూలంగా వారికి వివరించి నూతన పద్ధతులను పాటించే విధంగా వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నోముల మమత, జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్, సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, నాయకులు నోముల బస్వా రెడ్డి మర్రి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, కరుణాకర్ రెడ్డి, బొబ్బల జితేందర్ రెడ్డి, ఇటమోని మహేష్, అన్ రెడ్డి జగన్ రెడ్డి, నరసింహ, తోట శ్రీనివాస్, చింతల శ్రీశైలం, సామల సుధాకర్ రెడ్డి, మేకల సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జులై నెలలో 86 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

- జులై నెలలో 7 లక్షల 58 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి..
- వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ఉద్యోగులు పని చేయాలి..
- వర్షపాతం వల్ల తగ్గిన బొగ్గు ఉత్పత్తి..




**మణుగూరు, జులై 31 (జనంసాక్షి):** వర్షాల కారణంగా ఓ బి వెలికి తీతలో ఆటంకం కలిగిందని మణుగూరు ప్రధాన అధికారి దుర్గం రామచందర్ పేర్కొన్నారు. గురువారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జూన్ జులై నెలలో వర్షపాతం ఎక్కువగా ఉండటం వల్ల ఓబీ బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిందన్నారు. జూన్ నెలలో వర్షాలు పడటం వల్ల బొగ్గు తో పాటు ఓబీ తగ్గిందని అన్నారు. జులై నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల 58 వేల 500 టన్నులకు గాను 6 లక్షల 51 వేల 331 టన్నుల బొగ్గు ఉత్పత్తి అనగా 86 శాతం ఉత్పత్తి సాధించింది. ఏప్రిల్ నుండి జులై వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 36 లక్షల 58 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 39 లక్షల 50 వేల 620 టన్నులు ఉత్పత్తి అనగా 108 శాతం సాధించడం జరిగింది. జులై నెలలో 6 లక్షల 48 వేల 24 టన్నుల బొగ్గు రవాణా అలాగే ఏప్రిల్ నుండి జులై వరకు ప్రోగ్రెస్సివ్ గా 39 లక్షల 37 వేల 398 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. జులై నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 60 శాతం తో 7 లక్షల 22 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందనీ తెలిపారు. పదవి విరమణ,మెడికల్ ఉద్యోగులకు, పెన్షన్, గ్రాట్యుయిటీ,నూతన చేరికలు, మెరిట్ స్కాలర్షిప్ తదితర అంశాలకు సంబంధించిన చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటూ వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, రక్షణ అధికారి వెంకట రామారావు, డిజిఎం ఫైనాన్స్ ఎం అనురాధ, డి జి ఎం పర్సనల్ ఎస్ రమేష్ , డీజీఎం(ఐ ఈ) కె వెంకటరావు , ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జల ఉత్సవాలు

**రఘునాథపాలెం మండలం (31 జులై), జనంసాక్షి :** వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో 66 కోట్ల రూపాయలతో ప్రారంభించబడిన మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ లైన్ ద్వారా రఘునాథపాలెం మండలంలోని 33 చెరువులను కృష్ణా జలాలతో నింపాలని సంకల్పంతో ఈరోజు బావోజీ తండా రేగులకుంట చెరువు అలుగు పోయించుకున్న సందర్భంలో జల ఉత్సవాల్లో భాగంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు తుమ్మల నాగేశ్వరరావుకి పాలాభిషేకము మరియు పుష్పాభిషేకము చేయడం జరిగినది. ఈ కార్యక్రమం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన జరగగా. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంత రావు మరియు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం రెంటాల ప్రసాద్ దుంపటి నగేష్, చెరుకూరి పూర్ణచంద్రరావు, మోతిలాల్, బండి వెం కన్న, సుధాకర్, మంచుకొండ రైతు సంఘం అధ్యక్షులు బద్రు నాయక్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ కాలే పుల్లయ్యకు ఘనంగా వీడ్కోలు



**టేకులపల్లి, జులై 31(జనంసాక్షి):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ అవుతున్న కాలే పుల్లయ్యను ఎలక్ట్రికల్ సిబ్బంది, యూనియన్ నాయకులు ఘనంగా పూలమాలు, శాలువలతో సన్మానించిన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ లు భూక్య నాగేశ్వరరావు, బుడిగె వెంకట రమణ లు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో స్నేహపూర్వ కంగా మెదులుతూ కార్మికులకు అండగా నిలిచి అందరి మన్నలను పొందారన్నారు. పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగ కి తప్పనిసరి అని, మార్గానికి ముగింపు కాదని, శేష జీవితాన్ని ఎంతో ఆనందంతో కలలు కంటూ మీ జీవితాన్ని కొనసాగించవచ్చునని, మీ ముందు అద్భుతమైన, ప్రశాంతవంతమైన కొత్త అధ్యాయం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు గుగులోత్ బాసు, ఆర్కె చారి, ఈర్ల రమేష్, కోరి పెల్లి నాగేశ్వరరావు,బద్రు,జనరల్ అసిస్టెంట్స్, బాన్ సింగ్ మోహన్, సంతోష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు పదవి విరమణ సహజం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టిజీఎస్ఆర్టీసీ సూర్యాపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సైదులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో కండక్టర్ ఏపూరు దామోదర్, శ్రామిక్ తాడూరి వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో కండక్టర్ గా ఏపూరు దామోదర్, శ్రామిక్ గా తాడూరి వెంకటేశ్వర్లు సుదీర్ఘకాలం విధులను నిర్వర్తించడం అభినందనీయమని అన్నారు. ప్రయాణికులకు, సంస్థ అభివృద్ధికి నిబద్ధతతో వారు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన కండక్టర్ ఏపూరు దామోదర్, శ్రామిక్ తాడూరి వెంకటేశ్వర్లును ఆర్టీసీ సిబ్బంది,బంధువులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపరింటెండెంట్లు రమశ్రీ, ధనమ్మ, రమేష్, సుంకరి శ్రీనివాస్, సైదులు, సాగర్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# చేతులు శుభ్రం తోనే ఆరోగ్యానికి భద్రం






**మధిర, జులై 31 జనంసాక్షి:** మధిర మండలం తొండల గోపవరం గ్రామ పంచాయతి పరిధిలో గల తొర్లపాడు ప్రైమరి స్కూల్ నందు పిల్లలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాలు మేరకు పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది గురువారం ఉదయం ఫీల్డ్ విజిట్ లో భాగంగా విద్యార్థిని - విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా చేతులు శుభ్రం -ఆరోగ్యానికి భద్రం అంటూ హ్యాండ్ వాష్ పై డెమోన్స్ట్రేషన్ చేసి చూపించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య పిల్లలకు సంపూర్ణముగా ఆరోగ్య విద్య వారికీ అర్థం అయ్యే విధంగా వివరించి డెటాల్ హ్యాండ్ వాష్ తో చేతులు భోజనం పదార్థాలు తినే ముందు ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. చిరు వ్యాదులకు తగిన మందులు స్కూల్ ఉపాధ్యాయుల వద్ద ఏర్పాటు చేసినారు. ఉపాధ్యాయులు ఎన్ గోపి చంద్, ఎఎన్ఎమ్ భారతి, ఆశ కార్యకర్తవిజయమ్మ పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వారాల సర్వే చేసినారు. పారి శుద్యం గురించి ప్రజలకు సంపూర్ణముగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీ శ్రీనివాస్ జిపి గుమ్మస్తా శివ పాల్గొన్నారు.

# తాళ్లగొమ్మూరు పంచాయతీ మోటారు చోరీ



**బూర్గంపహాడ్ జులై 31 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం తాళ్లగుమ్మూరు పంచాయతీ కార్యాలయం స్టోర్ రూమ్లో గుర్తుతెలియని వ్యక్తులు మోటారును చోరీ చేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి తలగాని మురళి తెలిపిన వివరాల ప్రకారం... పంచాయతీ కార్యకలాపాలకు సంబంధించిన వస్తువులను ఫంక్షన్హాల్ పక్కన ఉన్న స్టోరూమ్లో ఉంచడం జరుగుతుందని, ఈ క్రమంలో అందులో మరమ్మతుల నిమిత్తం ఉంచిన రూ. 20వేల విలువైన మోటారును ఉంచడం జరిగింది. గురువారం విధుల్లో భాగంగా అక్కడకు వెళ్లిన సిబ్బందికి గది తాళం పగలగొట్టి ఉండటం, వ్యక్తులకు సంబంధించి బూట్లు, చెప్పుల గుర్తులు ఉండటంతో పాటు రిపేరు నిమిత్తం ఉంచిన మోటారు అపహరణకు గురైనట్లు తెలుసుకున్నారు. కార్యదర్శికి సమాచారం అందించడంతో ఆయన ఉదయం స్టోర్రూమ్లో మోటారు అపహరణకు గురైందని ఈ విషయాన్ని ఎంపీడీవో జమలారెడ్డితో పాటు స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో ఈ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ఇంజన్ను సైతం గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టిన సంఘటన పాఠకులకు విధితమే.

# ఐటీసీ, రోటరీ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ



**బూర్గంపహాడ్ జులై 31 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర పీహెచ్సీలో 15 మంది గర్భిణులకు ఐటీసీ, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు మాట్లాడుతూ గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తిన్నప్పుడే పుట్టబోయే బిడ్డతో పాటు వారు కూడా ఆరోగ్యంగా ఉంటా ర న్నారు. గర్భిణులు ఆరోగ్య రీత్యా వైద్యుల సలహాలు పాటించి క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్లు చెంగల్రావుతో పాటు చాంద్పాషా, డీపీ రాయ్, ఆసుపత్రి గైనకాలజిస్ట్ శ్రావణి, డెంటిస్ట్ తిరుపతి, ఆసుపత్రి సిబ్బంది, రోటరీక్లబ్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..

❑ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య .. ❑ కక్కిరేణి గ్రామ సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

❑గుంతల మయంగా ఉన్న రోడ్డుకు ఆర్ అండ్ బి అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి..

**రామన్నపేట, జులై 31 (జనంసాక్షి):**
అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లుల పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఎం ప్రజా సమస్యల పరిశీలనలో భాగంగా గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలించారు. అనంతరం జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గ్రామంలో అర్హులుగా ఉండి రేకుల చిన్న గదిలో ఉంటున్న వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు ఇల్లు మంజూరు కాకపోవడంతో నిరాశలో ఉన్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇల్లు లేని వారిని గుర్తించి వేంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎనిమిదో వార్డులో సీసీ రోడ్డు వేసిన దానిపై నీళ్లు నిలుస్తున్న రోడ్డును పరిశీలించారు. ఈ రోడ్డు పై రెండోసారి సిసి రోడ్డు వేసిన అధికారుల పరిశీలనలేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మళ్లీ వర్షం నీరు యధావిధిగా నిలుస్తూ వార్డు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సీసీ రోడ్డుపై నీళ్లు నిలవడంతో మురికిగుంటలాగా మారి దోమలకు నిలయంగా మారి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని వెంటనే



స్థానిక ఎంపీడీవో క్షేత్రస్థాయిలో సిసి రోడ్డును పరిశీలన చేసి సిసి రోడ్డుపై ఉన్న నీళ్లు తొలగించే విధంగా కృషి చేయాలని వారు కోరారు. రామన్నపేట నుండి కక్కిరేణి వరకు రోడ్డు గుంతలమయంతో అనేక ఇబ్బందులు పడుతున్న ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని, గతంలో అక్కడక్కడ ప్యాచ్ వర్క్ చేసి వదిలేశారని వెంటనే అధికారులు స్పందించి గుంతలు ఉన్నచోట మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆర్ అండ్ బి, ఎంపీడీవో ఆఫీస్ ముందు ఆందోళన చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వేముల సైదులు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివకుమార్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య , ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ , బాలకృష్ణ , పూలమ్మ , మంగమ్మ , రమాదేవి , రాములు , నరసింహ , శివ తదితరులు పాల్గొన్నారు.



## సాయినాధుని సేవలో మిర్యాలగూడ ఎమ్మెల్యే

**చింతపల్లి, జులై 31(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి నాథుని సేవలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సాయినాధుని చిత్రపటాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిపి కొండూరి భవాని పవన్ కుమార్,హరినాయక్, మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, తడకమల్ల శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## సింగన్నగూడెంలో డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల మౌలిక సదుపాయాల పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ అధికారులతోపరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జులై 31(జనం సాక్షి )**
భువనగిరి పట్టణం సింగన్నగూడెంలో డబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక సందుపాయల పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును అధికారులతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూడబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని అన్నారు.. రెండు నెలల్లో రెండు పడక గదులను ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని.. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..నియోజకవర్గ అభివృద్ధి మంత్రులు సహకారం కూడా అందుతుంది. మాజీ మంత్రి హరిష్ రావు పై మండిపడిన ఎమ్మెల్యే గురుకుల హాస్టల్ పై చిత్తశుద్ధి ఉంటే అప్పుడు ఎందుకు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకులాల కు మంచిరోజులు వచ్చాయి.. అలంపూర్ లో కొందరు పాదయాత్ర చేస్తున్నారు అని ఒకటి రెండు వాటిని చుపించి రాష్ట్రం మొత్తం ఒకే లా అనాడం సరికాదు. బీసీ డిగ్రీ కళాశాల త్వరలో భువనగిరికి రానుందని తెలిపారు.. భువనగిరి లో సంక్షేమ హాస్టల్ ను నూతనంగా నిర్మించి ఇవ్వడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలలకు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగింది..సాగు నీళ్ళు ఇవ్వడం జరిగింది.. బీసీ రిజర్వేషన్ 42% కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## యరగడ్లపల్లి అక్రమ నిర్మాణాలపై చర్యలేవి

అక్రమాలను వెలుగులోకి తెచ్చిన సామాజిక కార్యకర్తపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు..

ప్రభుత్వ స్టాంపులు, సంతకాల(పోర్జరీ)పై ఆరోపణలు..

నిజా నిజాలు నిగ్గు తేల్చవలసిన అధికారుల మౌనం వెనుక కారణమేమిటి?

**మర్రిగూడ, జూలై 31(జనం సాక్షి)**
నల్లగొండ జిల్లా,మర్రిగూడ మండలంలోని యరగడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 533లోని ప్రభుత్వ భూమిని తప్పుడు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టుగా సిద్దగోని నారాయణ పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై సంబంధిత ఆధారాలతో గతం లో మర్రిగూడ తహసీల్దార్‌కు సిద్ధగోని వెంకటేష్ పిర్యాదు చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పై పత్రికా కథనాలు వెలువడిన వెంటనే, పిర్యాదు చేసిన వ్యక్తిపై భూకబ్జాదారుడు బెదిరింపులకు దిగుతున్నాడని సమాచారం. ఈ నేపథ్యంతో వెంకటేష్ పై మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్టు సమాచారం. మరోవైపు, అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై పంచాయతీ సెక్రటరీ ఇప్పటికీ మౌనం వీడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సర్వే నెంబర్ 533లో ప్రభుత్వ భూమిని ఆన్లైన్‌లో ప్రైవేట్ పేరుకు మార్చడంలో సెక్రటరీ పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ స్టాంపులు, సంతకాల(పోర్జరీ)పై ఆరోపణలు వస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై పిర్యాదు దారుడు సిద్ధ గొని వెంకటేష్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూమి అక్రమంగా హస్తగతం చేస్తుండగా, అధికారులు 'మాకేం సంబంధం?' అన్న విధంగా వ్యవహరిస్తుండటం విచారకరం మండలంలోని ఒక బడా రాజకీయ నాయకుడి అండతో నారాయణ, ముత్యాలు రెచ్చిపోతున్నాడు" అంటూ ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు తక్షణ విచారణ చేపట్టి నిజాన్ని బయటపెట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

పి.ఏ.పల్లి/గుడిపల్లి,జూలై 31 (జనంసాక్షి)
గుడిపల్లి మండలంలోని కేశంనేనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలైన లబ్దిదారులందరికీ ఇళు ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏవి రెడ్డి,మండల నాయకులు కసిరెడ్డి శ్రీనివాసు రెడ్డి దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,యాదాద్రి ఇన్ఫ్రా చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుదర్శన యాగం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం సుదర్శన జయంతిని పురస్కరించుకొని సుదర్శన భగవానునికి పంచామృత తిరుమంజన స్నపనం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అత్యంత మహిమాన్వితమైన శ్రీ సుదర్శన శతక, మాలా మంత్రముల చేత శ్రీసుదర్శన యాగమును ఘనంగా నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలాచార్యులు శ్రీ సుదర్శన వైభవాన్ని భక్తులకు వివరించారు. విష్ణుమూర్తికి కలిగిన పంచ ఆయుధములలో శ్రీసుదర్శన చక్రము అత్యంత మహిమాన్వితమైనదని తెలిపారు. సుదర్శన భగవానుని ఆరాధించడం ద్వారా సకల శత్రునాశనం,ఆరోగ్యము ఐశ్వర్యములు కలుగుతాయని తెలిపారు. ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం




అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సుదర్శన భగవానునికి జయ జయ ధ్వానాలు పలికారు భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. నేటి ఉదయం 10 గంటలకు లక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

కారేపల్లి, జూలై31(జనంసాక్షి) :
కారేపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలు గురువారం ముమ్మరంగా సాగాయి. కారేపల్లి, శాంతినగర్ గ్రామాల్లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలలో కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గన్నారు. కారేపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ పాల్గని మాట్లాడారు. పేదల కలల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇల్లు నిర్మాణం చేసుకుంటున్న పేదలకు ఇబ్బందులు లేకుండా వెంటనే బిల్లులు మంజూరు అవుతున్నాయని దీంతో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదలందరికి విడుతల వారిగా ఇండ్లు ఇవ్వటమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇండ్లతో పాటు ప్రజలకిచ్చిన హామీలపై మాట తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెసునాయకులు పొలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్అలీ, ఎండీ.హనీఫ్, నాగండ్ల జగన్, గుండ్ల జగన్నాధం, వాంకుడోత్ నరేష్, వాంకుడోత్ భద్యా, పులి వెంకన్న, ఉప్పునూరి పరమేష్‌రెడ్డి, హన్మకొండ సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

**కారేపల్లి, జూలై31 (జనంసాక్షి) :**
కారేపల్లి మండలం తవిసిబోడులోని ఏకలవ్య మోడల్ స్కూల్ ను ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరీక్షించారు. పాఠశాలలోని నిల్వ ఉన్న సరుకులు, కిచెన్ రూమ్, మరుగుదొడ్లు, పరిసరాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అందుతున్న వసతులు, బోధన తీరుపై విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజర ను పరిశీలించారు. కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రతిభవంతులను తీర్చిదిద్దనుందని ఆశాభావం వ్యక్త చేశారు. పాఠశాలలో వసతులు, పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో వెంట ప్రిన్సిపాల్ ప్రశాంత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరీష్, రంజిత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్, కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.



# విద్యుద్ఘాతంతో మహిళ మృతి

కారేపల్లి, జూలై31(జనంసాక్షి) :
విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాధపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వనాధపల్లికి చెందిన బొగ్గారపు సరస్వతి(53) ఇంటి రేకుల పందిరిలో కట్టిన జీ వైరు దండెంపై ఆరవేసిన దుస్తులను తీస్తుండగా జీ వైరుకు విద్యుత్ ప్రసరించి విద్యుద్ఘాతంకు గురైంది. షాకు తగిలిన వెంటనే దుస్తులను గట్టిగా లాగటంతో జీవైరు మెడకు చుట్టుకుని తప్పించుకోలేక కుప్పకూలింది. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే విద్యుత్ ప్రసరణ ను నిలిపి వేసి చూడగా అప్పటికే సరస్వతి మృతి చెందింది. మృతురాలికి భర్త బొగ్గారపు కిషన్ రావు, కుమారుడు ఉన్నారు.



# అయిల్ ఫాంతో అధిక లాభాలు
## "ప్రకృతి వైపరీత్యాలు" తట్టుకునే పంట



**కారేపల్లి, జూలై31(జనంసాక్షి) :**
అయిల్ ఫాం ఇతర వ్యవసాయ పంటలతో పోలిస్తే, అన్ని విధాల లాభదాయకమని ఖమ్మం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ అన్నారు. గురువారం సింగరేణి మండలంలోని చీమలపాడులో రైతు పోతుల వెంకటేశ్వర్లు ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 ఏండ్లు ఆదాయాన్ని ఇచ్చే పంట అని అన్నారు. కోతులు, ప్రకఅతి వైపరీత్యాల నుండి హాని తక్కువతో పాటు చీడ పీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు. అయిల్ ఫాం మార్కెటింగ్ సౌకర్యం ఉందన్నారు. ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం ధరను రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందన్నారు. రూ.193 విలువ గల మొక్కను ప్రభుత్వం రాయితీ మీద రూ.20 అందిస్తుందన్నారు. దీంతో పాటు నాల్గేండ్ల పాటు ఏడాదికి ఎకరాకు రూ. 4200 చొప్పున నిర్వహణ ఖర్చుల చొప్పున ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, బీసీ, చిన్న-సన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఆయిల్ పామ్ తోటలలో డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి రూ. 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. అనంతరం పోతుల శ్రీనివాస్ కు సంబంధించిన డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించి, రైతు చేపడుతున్న సస్య రక్షణ చర్యలను, లాభాలను గురించి అడిగి తెలుసుకున్నారు. తాళ్లగూడెం లో బొప్పాయి, మిరప నర్సరీ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డ్ జారీ నిరంతర ప్రక్రియ

✧దేవరకొండ నియోజకవర్గంలో 11736 కొత్త రేషన్ కార్డులు జారీ..

✧ ధాన్యం ఉత్పత్తిలో భారత దేశంలోనే తెలంగాణకు అగ్రస్థానం

**పి.ఏ.పల్లి,జూలై 31(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలోని కోన మేకల వారి గూడెం సమీపాన ఉన్న వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నూతనంగా మంజూరు అయిన ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తాం అని ఆయన తెలిపారు.నిరుపేద, దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకి కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.అదే విధంగా ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని,ఎవరూ కార్డు రాలేదని కంగారు పడొద్దన్నారు.గత ప్రభుత్వ నాయకులు దోచుకోవడమే తప్ప అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి కడుపునిండా ఆరోగ్యకరమైన అన్నం అందించాలనే సంకల్పంతో,ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నాం.అభివృద్ధి



పనులకు శంకుస్థాపనలు చేయడమే కాదు,సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలు సుఖంగా,సంతోషంగా జీవించేలా పాలన చేస్తున్నాం.ఈ ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నాం.

✧ మహిళలకు ఆర్థిక భరోసా వడ్డీ లేని రుణాలు..

✧ గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..

✧ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

✧ రూ.500కే గ్యాస్ సిలిండర్..

✧ 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్..

✧ రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ..

✧ రైతులకు రుణ మాఫీ,రైతు భరోసా..

ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల పట్ల నిబద్ధతతో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు ,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని అమలు చేయొద్దు

**బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్**

చండూరు, జులై 31 ( జనంసాక్షి ) :
రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతనంగా ప్రారంభించాలని నిర్ణయించిన నూతన మద్యం పాలసీ విధానాన్ని విరమించుకోవాలని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బెల్లకొండ స్వాతి కి బీజేపీ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలకు గాను టెండర్ల లో పోటీ తత్వాన్ని పెంచి సుమారు లక్ష 25 వేల టెండర్లు వేయించి 2500 కోట్లు ఆదాయం వచ్చినట్లు ప్రకటించి, టెండర్ల ద్వారానే మధ్యతరగతి వారిని దోచుకుందని ఆరోపించారు. నాటి ప్రభుత్వానికి రెట్టింపు మోసంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు మించి ప్రజల మూడింతలు ప్రజలను త్రాగుబోతులుగా చేసే ప్రయత్నంలో ఉందని విమర్శించారు. అలాగే తెలంగాణ ఎక్సైజ్ పాలసీలో సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయ మార్గం ఎంచుకుని ఆ డబ్బులనే కొన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగించే విధానాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. నేటి నూతన ఎక్సైజ్ పాలసీలో గ్రామానికి



ఒక నూతన మద్యం దుకాణం, నగరానికి ఒక నూతన పబ్ మంజూరు చేస్తామంటూ, బీర్లను స్థానికంగానే తయారు చేయిస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణ లో విచ్చలవిడిగా మద్యంతో ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని, నూతన ఎక్సైజ్ విధ్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ వారు చేశారు. ప్రభుత్వం బలవంతంగా గ్రామీణ వైన్సులు ఏర్పాటు చేసినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాటిపై దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి, చెనగాని శేఖర్, కోశాధికారి మంచుకొండ సాగర్, కారింగు రాజు తదితరులు పాల్గొన్నారు.